Time : 3 Hours

D

Marks : 160

**Instructions :**

(i) Each question carries *one* mark.
ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు.

(ii) Choose the correct or most appropriate answer from the given options to the following questions and darken, with blue/black ball point pen the corresponding digit 1, 2, 3 or 4 in the circle pertaining to the question number concerned in the OMR Answer Sheet, separately supplied to you.
దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె 1, 2, 3 లేక 4 వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్నకు సంబంధించిన సంఖ్యగల పేటికను బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను ఉపయోగించి నింపవలెను.

## BOTANY

1. Identify the correct pair of combinations

(I) Zeatin — Adenine derivative — Overcoming apical dominance

(II) $C_2H_4$ — Indole compound — Effective in fruit ripening

(III) ABA — Carotenoid derivative — Induction of parthenocarpy

(IV) $GA_3$ — Terpene — Bolting in cabbage

సరియైన మేళవింపు గల జతను గుర్తించండి.

(I) జియాటిన్ — అడినీన్ ఉత్పన్నము — అగ్రాధిక్యతను పోగొడతాయి

(II) $C_2H_4$ — ఇండోల్ యోగికము — ఫలాల పరిపక్వతకు దోహదం

(III) ABA — కెరోటినాయిడ్ ఉత్పన్నము — అనిషేక ఫలన ప్రేరణ

(IV) $GA_3$ — టర్పీన్ — కాబేజిలో బోల్టింగ్

(1) (II, III) (2) (II, IV) (3) (I, IV) (4) (III, IV)

**Rough Work**

D

2. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Munch | (I) Stomatal movement |
| (B) Darwin | (II) Hastened fruit ripening by volatiles |
| (C) Cousins | (III) Growth of coleoptiles towards light |
| (D) Levitt | (IV) Nature of enzyme action |
| | (V) Bidirectional transport in phloem |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) ముంచ్ | (I) పత్ర రంధ్రాల చలనం |
| (B) డార్విన్ | (II) బాష్పశీల పదార్థాలవల్ల ఫలాల పక్వతవేగిరమవడం |
| (C) కజిన్స్ | (III) ప్రాంకుర కంచుకము కాంతి దిశగా పెరగడం |
| (D) లెవిట్ | (IV) ఎన్‌జైమ్ చర్యా స్వభావం |
| | (V) పోషక కణజాలంలో ద్విదిశ రవాణా |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (V) | (I) | (II) |
| (2) | (IV) | (V) | (I) | (II) |
| (3) | (V) | (III) | (II) | (I) |
| (4) | (III) | (I) | (IV) | (V) |

3. What is the type of nutrition in purple and green sulphur bacteria ?

(1) Photoautotrophic (2) Chemoautotropic

(3) Photoheterotrophic (4) Chemoheterotrophic

పర్పుల్ మరియు ఆకుపచ్చ సల్ఫర్ బాక్టీరియమ్‌ల పోషణ రకం ఏది?

(1) కాంతి స్వయం పోషితం (2) రసాయన స్వయం పోషితం

(3) కాంతి పరపోషితం (4) రసాయన పరపోషితం

**Rough Work**

4. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Viroid infecting tomato plant | (I) 6,500 nucleotides |
| (B) TMV | (II) 300-400 nucleotides |
| (C) Polio virus | (III) Two identical molecules of RNA |
| (D) Lentivirus | (IV) Many sided |
| | (V) Prion |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) టొమాటో మొక్కను సంక్రమించే వైరాయిడ్ | (I) 6500 న్యూక్లియోటైడులు |
| (B) TMV | (II) 300-400 న్యూక్లియోటైడులు |
| (C) పోలియో వైరస్ | (III) రెండు సారూప్యత గల RNA అణువులు |
| (D) లెంటి వైరస్ | (IV) బహుముఖం |
| | (V) ప్రియాన్ |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (I) | (IV) | (III) |
| (2) | (III) | (I) | (IV) | (II) |
| (3) | (II) | (IV) | (V) | (I) |
| (4) | (I) | (V) | (III) | (II) |

5. A cross between pure breeding plant with red dots on leaves and pure breeding white dotted plant produces heterozygotes that have both red and white dots. On self pollination of $F_1$, what fraction of plants show both red and white dots on the leaves ?

పత్రాల మీద ఎరుపురంగు మచ్చలున్న శుద్ధ మొక్కను తెలుపురంగు మచ్చలున్న శుద్ధ మొక్కతో సంకరణం చేయగా ఎరుపు మరియు తెలుపు మచ్చలు రెండూ ఉన్న విషమ యుగ్మజాలు ఉత్పత్తి చేయబడ్డాయి. $F_1$ లో స్వపరాగ సంపర్కం చేసినపుడు పత్రాల మీద ఎరుపు మరియు తెలుపు మచ్చలు రెండూ ఉన్న మొక్కల భాగం (fraction) ఎంత?

(1) 1/2  (2) 1/4  (3) 2/3  (4) 3/4

**Rough Work**

6. How many phenotypic classes are produced for a pair of characters in a monohybrid test cross ?
ఒక జత లక్షణాలు కలిగివుండిన ఏక సంకరంలో పరీక్షా సంకరణం వల్ల ఎన్ని దృశ్యరూప రకాలు వస్తాయి?
(1) 2 (2) 4 (3) 1 (4) 3

7. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Operon | (I) Binding of repressor proteins |
| (B) Operator | (II) Binding of RNA polymerase |
| (C) Promoter | (III) Inactivated by inducer |
| (D) Repressor | (IV) Binding to polynucleotide phosphorylase |
| | (V) Polycistronic structural gene regulation |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) ఒపెరాన్ | (I) రెప్రెసార్ ప్రోటీన్ బంధితమవుట |
| (B) ఆపరేటర్ | (II) RNA పాలీమరేజ్ బంధితమవుట |
| (C) ప్రమోటర్ | (III) ప్రేరకంచే నిర్వీర్యం చేయబడుతుంది |
| (D) రెప్రెసార్ | (IV) పాలీన్యూక్లియోటైడ్ ఫాస్ఫారిలేజ్‌కు బంధితమవుట |
| | (V) పాలిసిస్ట్రానిక్ నిర్మాణ జన్యువు నియంత్రణ |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (III) | (I) | (II) |
| (2) | (III) | (V) | (IV) | (I) |
| (3) | (II) | (IV) | (III) | (V) |
| (4) | (V) | (I) | (II) | (III) |

8. *Escherichia coli*, in which both the strands of DNA are labelled with $^{15}N$ is transferred to $^{14}N$ medium and allowed to replicate for three generations. Find out the number of hybrid DNA molecules in the third generation.
DNA రెండు పోచలు $^{15}N$ తో లేబుల్ చేయబడిన ఎశ్చరీషియా కోలైను $^{14}N$ గల యానకంలోకి మార్చి మూడు తరాల వరకు ద్విగుణికృతపరచారు. మూడవ తరంలో సంకర DNA అణువుల సంఖ్యను కనుగొనుము.
(1) 8 (2) 2 (3) 12 (4) 10

**Rough Work**

**D**

9. A DNA segment has AGA GCA ATA CCA ACA ACC nucleotides in a sequence. The segment of polypeptide chain synthesized from this DNA through mRNA has the following aminoacid sequence

ఒక DNA ఖండితంలో AGA GCA ATA CCA ACA ACC అనే న్యూక్లియోటైడ్‌లు వరుసక్రమంలో ఉన్నాయి. ఈ DNA నుండి mRNA ద్వారా సంశ్లేషించబడిన పాలిపెప్టైడు గొలుసులోని అమైనో ఆమ్లాల వరుసక్రమం ఈ విధంగా ఉన్నాయి

(1) Arg – Tyr – Ser – Cys – Trp – Gly

(2) Ser – Arg – Tyr – Gly – Cys – Trp

(3) Cys – Trp – Ser – Gly – Arg – Arg

(4) Tyr – Cys – Trp – Ser – Gly – Arg

---

10. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Cellulase | (I) Cell wall of bacteria |
| (B) Chitinase | (II) Cell wall of plant cells |
| (C) Lysozyme | (III) Proteins |
| (D) Protease | (IV) Cell wall of fungal cells |
| | (V) RNA |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) సెల్యులేజ్ | (I) బాక్టీరియాల కణకవచం |
| (B) ఖైటినేజ్ | (II) మొక్క కణాల కణకవచం |
| (C) లైసోజైమ్ | (III) ప్రోటీన్‌లు |
| (D) ప్రోటియేజ్ | (IV) శిలీంధ్ర కణాల కణకవచం |
| | (V) RNA |

The correct match is.

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (IV) | (I) | (III) |
| (2) | (II) | (I) | (IV) | (III) |
| (3) | (V) | (I) | (III) | (II) |
| (4) | (V) | (IV) | (I) | (II) |

---

**Rough Work**

D

11. Tobacco plants resistant to *Meloidegyne incognitia* were developed using a method of cellular defence which relates to

(1) Silencing the translation of specific mRNA
(2) Silencing the transcription of specific mRNA
(3) Activation of specific tRNA
(4) Activation of specific mRNA

మెలోయిడిగైనీ ఇన్‌కాగ్నిషియాకు నిరోధకత కలిగిన పొగాకు మొక్కలను తయారుచేయటానికి ఉపయోగించిన కణరక్షణ పద్ధతి దీనికి సంబంధించింది

(1) విశిష్ట mRNA యొక్క అనువాదమును సైలెన్సింగ్ (Silencing) చేయుట
(2) విశిష్ట mRNA యొక్క అనులేఖనమును సైలెన్సింగ్ (Silencing) చేయుట
(3) విశిష్ట tRNAను ఉత్తేజపరచుట
(4) విశిష్ట mRNAను ఉత్తేజపరచుట

---

12. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Vector | (I) Resistant to cotton bollworm |
| (B) Downstream processing | (II) Mobile genetic elements |
| (C) Cry II Ab | (III) Controls corn borer |
| (D) Transposons | (IV) Ti plasmid |
| | (V) Purifying protein in biopharmaceuticals |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) వాహకం | (I) పత్తి బాల్‌వార్మ్‌కు ప్రతినిరోధకత |
| (B) అనుప్రవాహ ప్రక్రియ | (II) చలన జన్యువలిమెంట్లు |
| (C) Cry II Ab | (III) ప్రత్తికాయ తొలిచే పురుగు నియంత్రణ |
| (D) ట్రాన్స్‌పోసాన్లు | (IV) Ti ప్లాస్మిడు |
| | (V) జీవ ఔషధాలలో ప్రోటీన్‌ను శుద్ధిపరచుట |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (V) | (II) | (III) |
| (2) | (III) | (V) | (IV) | (II) |
| (3) | (IV) | (II) | (I) | (V) |
| (4) | (IV) | (V) | (I) | (II) |

---

**Rough Work**

D

13. Identify the correct pair of characters of a bacterium which is useful in production of methane

(I) Recyclers of inorganic nutrients

(II) Present in stomach of cattle

(III) Obtain energy from sunlight

(IV) Aerobes

మీథేన్ ఉత్పత్తి చేయుటానికి ఉపయోగించే బాక్టీరియమ్ యొక్క సరియైన లక్షణాల జతను గుర్తించండి

(I) అసేంద్రియ పోషకాల పునఃచక్రీయాలు

(II) పశువుల జీర్ణకోశంలో ఉంటాయి

(III) సూర్యరశ్మి నుండి శక్తిని పొందుతాయి

(IV) వాయుగత జీవులు

(1) (II, III) (2) (I, II) (3) (I, IV) (4) (III, IV)

---

14. Which one of the following variety is resistant to white rust disease

(1) Pusa Sem 2 (2) Pusa Komal

(3) Pusa Sawani (4) Pusa Swarnim

తెల్లటి కుంకుమ తెగులు వ్యాధికి ప్రతినిరోధకత చూపే రకం

(1) పూసా సెమ్ 2 (2) పూసా కోమల్

(3) పూసా సవాని (4) పూసా స్వర్ణిం

---

15. Identify the correct pair of combinations

(I) *Vallisneria* — Long stalked female flowers — Hydrophily

(II) *Tribulus* — Annual — Root succulent

(III) *Hydrilla* — Submerged rooted hydrophytes — Aerenchyma

(IV) *Casurina* — Perennial — Phylloclades

సరియైన మేళవింపు జతను గుర్తించండి

(I) వాలిస్‌నేరియా — పొడవైన వృంతాలుగల స్త్రీ పుష్పాలు — జలపరాగ సంపర్కం

(II) ట్రిబ్యులస్ — ఏకవార్షికం — రసభరితమైన వేళ్ళు

(III) హైడ్రిల్లా — నీటిలో మునిగి ఉండి లగ్నీకరణం చెందిన మొక్కలు — వాయు పూరిత మృదు కణజాలం

(IV) కాజురైనా — బహువార్షికం — పత్రాభకాండాలు

(1) (III, IV) (2) (II, III) (3) (I, IV) (4) (I, III)

---

**Rough Work**

D

16. Find out the correct pair of statements

(I) In completely plasmolysed cell, pressure potential does not contribute to water potential.

(II) If a cell is placed in hypotonic solution for longer time, the cell membrane shrinks away from its cell wall.

(III) Apoplastic system comprises of interconnected protoplasts.

(IV) Polypeptides have more imbibing capacity than polysaccharides.

సరియైన వ్యాఖ్యల జతను గుర్తించండి

(I) పూర్తిగా కణద్రవ్య సంకోచం చెందిన కణాలలో నీటిశక్మ విలువలో పీడనశక్మ పాత్ర ఏమి ఉండదు

(II) ఒక కణాన్ని అల్పగాఢ ద్రావణంలో దీర్ఘకాలం ఉంచితే కణపొర కణకవచం నుండి కుంచించుకొని పోతుంది

(III) ప్రోటోప్లాస్టల అంతర్జాల వ్యవస్థ అపోప్లాస్ట వ్యవస్థలో ఉంటుంది

(IV) పాలీశాఖరైడ్‌ల కంటే పాలీపెప్టైడ్‌ల నిపానశక్తి ఎక్కువ

(1) (I, IV) (2) (I, II) (3) (II, IV) (4) (III, IV)

---

17. Identify the physiological functions of two microelements, of them, the former is required for the synthesis and the latter for oxidation of IAA respectively.

(I) Constituent of chlorophyll molecule

(II) Maintenance of cell turgidity

(III) Splitting of water in photosynthesis

(IV) Co-factor for carboxypeptidase

(V) Component of methionine

వరుసగా మొదటిది IAA సంశ్లేషణకు, రెండోది IAA ఆక్సీకరణకు అవసరమయ్యే రెండు సూక్ష్మ పోషకాల శరీర ధర్మ విధులను గుర్తించండి

(I) పత్రహరిత అణువులో ఒక భాగం

(II) కణాల స్పీతంను నిర్ణయించును (Maintenance)

(III) కిరణజన్య సంయోగక్రియలో నీటి విచ్ఛేదన

(IV) కార్బాక్సిపెప్టిడేజ్‌కి సహకారకం

(V) మిథియోనిన్ అనుఘటకం

The correct answer is

ఇది సరియైన సమాధానం

(1) (II, V) (2) (IV, II) (3) (V, I) (4) (IV, III)

---

**Rough Work**

18. Identify the correct pair of answers indicating the reactions catalysed by "Isomerases" class of enzymes.

(I) Conversion of glyceraldehyde-3-phosphate to dihydroxy acetone phosphate in Calvin cycle.

(II) Formation of malic acid from fumaric acid in Tricarboxylic acid cycle.

(III) Carboxylation of phosphoenol pyruvate in Hatch-Slack pathway.

(IV) Fructose-6-phosphate formation from Glucose-6-phosphate in EMP pathway.

"ఐసోమరేజ్" విభాగపు ఎన్‌జైమ్‌లు ఉత్ప్రేరింపచేసే చర్యల జతను సూచించే సమాధానాన్ని గుర్తించండి.

(I) కాల్విన్ వలయంలో గ్లిసరాల్డిహైడ్-3-ఫాస్ఫేట్, డైహైడ్రాక్సీ ఎసిటోన్ ఫాస్ఫేట్‌గా మారడం

(II) ట్రైకార్బాక్సిలిక్ వలయంలో ఫ్యుమరిక్ ఆమ్లం నుండి మాలిక్ ఆమ్లం ఏర్పడటం

(III) హచ్-స్లాక్ పథంలో ఫాస్ఫోఈనాల్ పైరువేట్ కార్బాక్సిలేషన్ జరగడం

(IV) EMP పథంలో గ్లూకోజ్-6-ఫాస్ఫేట్ నుండి ఫ్రక్టోజ్-6-ఫాస్ఫేట్ ఏర్పడటం

The correct pair is

ఇది సరియైన జోడి

(1) (II, IV) (2) (I, IV) (3) (I, III) (4) (II, III)

---

19. The number of ATP molecules formed from 8 molecules of $H_2O$ due to noncyclic electron transport and subsequent photophosphorylation is

[Assume that quinone cycle facilitates the transfer $4H^+$ to the lumen of thylakoid membrane for every two electrons passing through electron transport system and one ATP is formed for every $3H^+$ moving down the proton gradient by the mediation of $F_0 - F_1$ ATPase]

8 అణువుల $H_2O$ నుండి అచక్రీయ ఎలక్ట్రాన్ రవాణా, తదనంతర కాంతి ఫాస్ఫోరిలేషన్ ఫలితంగా ఏర్పడే ATP అణువుల సంఖ్య

(ఎలక్ట్రాన్ రవాణా ద్వారా పయనించే ప్రతి రెండు ఎలక్ట్రాన్‌లకు క్వినోన్ వలయం $4H^+$ లను థైలకాయిడ్ త్వచపు ల్యూమెన్‌లోకి బదిలీ చేస్తుందని మరియు ప్రోటాను ప్రవణత దిగువ దిశగా $F_0 - F_1$ ATP యేజ్ ద్వారా ప్రయాణించే ప్రతి $3H^+$ లకు ఒక ATP ఏర్పడుతుందని భావించండి)

(1) 8 (2) 4 (3) 16 (4) 12

---

20. The correct sequence of the involvement of the following components in non-cyclic electron transport

అచక్రీయ ఎలక్ట్రాన్ రవాణాలో పాల్గొనే ఈ క్రింది అనుఘటకాల సరియైన క్రమము

(I) PC (II) PQ (III) Pheo (IV) Fd

The correct sequence is

సరియైన వరుసక్రమం

(1) (II, I, III, IV) (2) (III, II, IV, I) (3) (IV, I, II, III) (4) (III, II, I, IV)

---

**Rough Work**

21. Which of the two statements together supports that respiratory pathway is an 'amphibolic pathway' ?
(I) Fats breakdown to glycerol and fatty acids, subsequently yields acetyl co-enzyme 'A'.
(II) In respiration, C-C bonds of complex compounds breakdown through oxidation leading to release of energy.
(III) Acetyl coenzyme 'A' from the respiratory pathway is withdrawn for the synthesis of fatty acids.
(IV) Proteins are degraded by protease to amino acids and enter the respiratory pathway.
ఈ క్రింది ఏ రెండు వ్యాఖ్యలు కూడి శ్వాసక్రియ ఒక "ఉభయ జీవక్రియ పథం" అనడాన్ని నిర్ధారిస్తాయి
(I) కొవ్వులు, గ్లిసరాల్ మరియు కొవ్వు ఆమ్లాలుగా విచ్ఛిన్నం చెంది తదనంతరం అసిటైల్ కో-ఎన్‌జైమ్ 'A' గా ఏర్పడతాయి
(II) శ్వాసక్రియలో సంక్లిష్ట పదార్థాలలో C-C బంధాలు ఆక్సీకరణం ద్వారా విచ్ఛిన్నమై శక్తిని విడుదల చేస్తాయి
(III) ఎసిటైల్ కోఎన్‌జైమ్ 'A' లు శ్వాసక్రియా పథం నుంచి బయటపడి కొవ్వు ఆమ్లాల సంశ్లేషణానికి దోహదపడతాయి
(IV) ప్రోటీనులు, ప్రోటియేజ్ ద్వారా అమైనో ఆమ్లాలుగా విచ్ఛిన్నమై, శ్వాసక్రియా పథంలోకి ప్రవేశిస్తాయి.
(1) (I, II) (2) (I, IV) (3) (II, IV) (4) (II, III)

22. A taxon belonging to order sapindales has a single seeded fleshy fruit with edible mesocarp and stony endocarp. The number of carpels in the flower of this taxon is
కండగల ఫలంలో టెంకలాంటి అంతఃఫలకవచాన్ని మరియు తినే మధ్య ఫలకవచంతో ఒకే విత్తనాన్ని కలిగి ఉండే ఒక టాక్సాన్ సాపిండేలిస్ క్రమానికి చెంది ఉంటుంది. ఈ టాక్సాన్ యొక్క పుష్పంలోని ఫలదళాల సంఖ్య ఈ విధంగా ఉంటుంది
(1) 3 (2) 5 (3) 1 (4) 2

23. Identify the correct pair of combination
(I) *Aspergillus* — Meiosis occurs in asci — Produces citric acid
(II) *Albugo* — Coenocytic hyphae — Parasite on mustard
(III) *Penicillium* — Basidiospores — Multicellular
(IV) *Colletotrichum* — Conidia — Smut disease
సరియైన మేళవింపుల జతను గుర్తించండి
(I) ఆస్పర్జిల్లస్ — ఆస్కస్‌లలో క్షయకరణ విభజన జరుగుతుంది — సిట్రిక్ ఆమ్లం ఉత్పత్తి
(II) ఆల్బుగో — సినోసైటిక్ తంతువులు — ఆవ మొక్కపై పరాన్నజీవి
(III) పెనిసిలియం — బెసీడియోస్పోరులు — బహుకణయుతం
(IV) కొల్లెటోట్రైఖమ్ — కొనీడియమ్‌లు — కాటుక తెగులు
(1) (II), (III) (2) (III), (IV) (3) (I), (IV) (4) (I), (II)

**Rough Work**

D

24. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Genetic nature of RNA | (I) George Gamow |
| (B) Binomial Nomenclature | (II) Hugo de Vries |
| (C) Triplet Codon | (III) Frankel Conrat |
| (D) Ecology | (IV) Warming |
| | (V) Gaspard Bauhin |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) ఆర్.ఎన్.ఎ. జన్యుతత్వం | (I) జార్జ్ గామోవ్ |
| (B) ద్వినామ నామీకరణం | (II) హ్యూగో డీ వ్రీస్ |
| (C) త్రిక సంకేతం | (III) ఫ్రాంకిల్ కోన్‌రాట్ |
| (D) ఆవరణ శాస్త్రం | (IV) వార్మింగ్ |
| | (V) గాస్పర్డ్ బాహిన్ |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (I) | (II) | (V) |
| (2) | (III) | (V) | (IV) | (I) |
| (3) | (IV) | (V) | (I) | (II) |
| (4) | (III) | (V) | (I) | (IV) |

25. Identify the correct pair of combination

(I) *Chara* — Monoecious — Chlorophyll a, b

(II) *Salvinia* — Homosporous — Free floating hydrophyte

(III) *Ectocarpus* — Filamentous form — Chlorophyll a, d

(IV) *Laminaria* — Biflagellate gametes — Haplo-diplontic life cycle

సరియైన మేళవింపుల జతను గుర్తించండి.

(I) కారా — ద్విలింగాశ్రయి — పత్రహరితం a, b

(II) సాల్వీనియా — సమసిద్ధబీజస్థితి — నీటిపై స్వేచ్ఛగా తేలే మొక్క

(III) ఎక్టోకార్పస్ — తంతురూపం — పత్రహరితం a, d

(IV) లామినేరియా — ద్వికశాభయుత సంయోగ బీజాలు — ఏక-ద్వయస్థితిక జీవిత చక్రం

(1) (II), (III) (2) (I), (IV) (3) (I), (III) (4) (III), (IV)

**Rough Work**

26. Identify the correct combination

(1) Neem — Absence of buds in the axil of leaflets — Pinnately compound leaf

(2) Sunflower — Opposite phyllotaxy — Inferior ovary

(3) Carrot — Flowers brought to same height due to varied lengths of pedicels — Involucre of bracts

(4) *Pistia* — Discoid stem — Lateral branch with many internodes

సరియైన మేళవింపును గుర్తించండి.

(1) వేప — పత్రకాల గ్రీవాలలో మొగ్గలు లోపించడం — పిచ్ఛాకార సంయుక్త పత్రం

(2) సూర్యకాంతం — అభిముఖ పత్రవిన్యాసం — నిమ్న అండాశయం

(3) కారట్ — పుష్పవృంతాలు వేర్వేరు పొడవుల్లో ఉండి పుష్పాలన్నీ ఒకే ఎత్తులో ఉండటం — పరిచక్రపుచ్ఛావళి

(4) పిస్టియా — చక్రాభ కాండం — అనేక కణుపు మధ్యమాలను కలిగిన పార్శ్వశాఖ

---

27. Three plants (A, B, C) are observed. 'A' has suckers. The edible parts in it are the inflorescence axis and juicy succulent bracts. 'B' belongs to family Moraceae. The edible part is succulent perianth. In 'C' polyadelphous androecium is present and the edible part is juicy succulent placental hairs of endocarp. Identify the types of fruits in A, B and C respectively.

(1) Sorosis, compound fruit, hesperidium

(2) Compound fruit, syconus, berry

(3) False fruit, aggregate of berries, hesperidium

(4) Aggregate fruit, berry, pepo

మూడు మొక్కలను (A, B, C) పరిశీలించడం జరిగింది. 'A' పిలక మొక్కలను కలిగి ఉంటుంది. దీనిలో పుష్ప విన్యాసం అక్షం మరియు రసయుత, రసభరిత పుష్పపుచ్ఛాలు తినే భాగంగా ఉంటాయి. 'B' మోరేసి కుటుంబానికి చెందుతుంది. దీనిలో తినే భాగం రసభరిత పరిపత్రాలు. 'C'లో బహు బంధక కేసరావళి ఉంటుంది. తినే భాగం అంతః ఫలకవచంలోని రసయుత, రసభరిత అండన్యాస కేశాలు. A, B మరియు C మొక్కలలోని ఫలాల రకాలను వరుసగా గుర్తించండి.

(1) సోరోసిస్, సంయోగఫలం, హెస్పిరీడియమ్

(2) సంయోగఫలం, సైకోనస్, మృదుఫలం

(3) అనృతఫలం, మృదుఫలాలతో కూడిన సంకలితఫలం, హెస్పిరీడియమ్

(4) సంకలితఫలం, మృదుఫలం, పెపో

---

**Rough Work**

D

28. Identify the plant which is not having unilocular ovary

(1) Cucumber (2) Cashew (3) China rose (4) Chilli

ఏకబిల అండాశయాన్ని కలిగి ఉండని మొక్కను గుర్తించండి.

(1) కుకుంబర్ (2) జీడిమామిడి (3) మందార (4) మిరప

---

29. Identify the wrong statement

(1) Plants produced vegetatively or asexually are called clones.

(2) Organisms exhibiting external fertilization release a large number of gametes.

(3) Development of embryo from fertilized female gamete is called parthenogenesis.

(4) Conidia are formed in *Alternaria*.

సరికాని వ్యాఖ్యను గుర్తించండి

(1) అలైంగిక పద్ధతి లేదా శాకీయపరంగా ఏర్పడే మొక్కలను క్లోన్‌లు అంటారు

(2) బాహ్యఫలదీకరణ చూపే జీవులు సంయోగబీజాలను ఎక్కువ సంఖ్యలో విడుదల చేస్తాయి

(3) ఫలదీకరణ చెందిన స్త్రీ సంయోగ బీజం నుంచి పిండం ఏర్పడటాన్ని అనిషేకజననం అంటారు

(4) ఆల్టర్నేరియాలో కొనీడియమ్‌లు ఏర్పడతాయి

---

30. The character associated with the plant in which pollination is by *Tageticula*

(1) Marginal placentation (2) Pentamerous flowers

(3) Trilocular ovary (4) Perigynous flowers

టాజిటక్యులా వల్ల పరాగసంపర్కం జరిగే మొక్కకు సంబంధించిన లక్షణం

(1) ఉపాంత అండన్యాసం (2) పంచ భాగయుత పుష్పాలు

(3) త్రిబిలయుత అండాశయం (4) పర్యండకోశ పుష్పాలు

---

**Rough Work**

31. In plant 'A' the seeds will not germinate until they have been exposed to low temperatures in moist conditions in the presence of oxygen. 'B' plant flower has basal placentation and head inflorescence. In 'C' plant, flower has cup shaped thalamus and the reproductive organs in it are enclosed by two petals present on the anterior side of the flower. Identify the following characters found in A, B and C respectively

(I) Slightly curved embryo sac

(II) Micropyle, chalaza and funiculus are on the same vertical line

(III) 180° curvature of the body of the ovule.

'A' మొక్కలోని విత్తనాలు ఆక్సిజన్ సమక్షంలో తేమభరిత పరిస్థితులలో తక్కువ ఉష్ణోగ్రతలకు బహిర్గతమయ్యే వరకు అంకురించలేవు. 'B' మొక్క పుష్పంలో పీఠ అండన్యాసాన్ని మరియు శీర్షవత్ పుష్పవిన్యాసాన్ని కలిగి ఉంటుంది. 'C' మొక్క పుష్పంలో గిన్నెవంటి పుష్పవిన్యాసం ఉంటుంది మరియు పుష్పానికి పుర్వాంతంలో ఉండే రెండు ఆకర్షణ పత్రాలు ప్రత్యుత్పత్తి అంగాలను కప్పి ఉంచుతాయి. A, B మరియు Cలో కనిపించే ఈ క్రింది లక్షణాలను వరుసగా గుర్తించండి

(I) పిండకోశం కొద్దిగా వంపు తిరిగి ఉంటుంది

(II) అండద్వారం, చలాజా, అండవృంతం ఒకే నిలువు రేఖపై అమరి ఉంటాయి

(III) 180° కోణంలో వంపు తిరిగిన అండదేహం

(1) (II), (III), (I) (2) (I), (III), (II) (3) (III), (I), (II) (4) (I), (II), (III)

---

32. In a flower of a plant, the number of carpels is equal to the number of inner whorl of perianth lobes and cotyledons in the seed of that plant is 1/3 of carpel number. What is the arrangement of ovules on placenta of the flower of that plant ?

(1) Axile (2) Marginal (3) Basal (4) Parietal

ఒక మొక్క యొక్క పుష్పంలో ఫలదళాల సంఖ్య లోపలి వలయంలోని పరిపత్రాల తమ్మెల సంఖ్యకు సమానం మరియు విత్తనంలో బీజదళాలు, ఫలదళాల సంఖ్యలో 1/3 ఉన్నాయి. ఆ మొక్క పుష్పంలో అండాలు అండన్యాసస్థానంలో ఏ అమరికలో ఉంటాయి?

(1) అక్షీయం (2) ఉపాంతం (3) పీఠ (4) కుడ్య

---

**Rough Work**

33. Identify the series in ascending order with respect to the number of cohorts present in them.
(1) Inferae, calyciflorae, bicarpellatae, thalamiflorae
(2) Heteromerae, disciflorae, calyciflorae, thalamiflorae
(3) Calyciflorae, thalamiflorae, bicarpellatae, inferae
(4) Heteromerae, bicarpellatae, inferae, calyciflorae

ఉండే సమూహాల సంఖ్యాపరంగా ఈ శ్రేణులను ఆరోహక క్రమంలో గుర్తించండి
(1) ఇన్‌ఫెరే, కాలిసిప్లోరే, బైకార్పెల్లేటే, థలామిఫ్లోరే
(2) హెటిరోమిరే, డిస్కిఫ్లోరే, కాలిసిఫ్లోరే, థలామిఫ్లోరే
(3) కాలిసిఫ్లోరే, థలామిఫ్లోరే, బైకార్పెల్లేటే, ఇన్‌ఫెరే
(4) హెటిరోమిరే, బైకార్పెల్లేటే, ఇన్‌ఫెరే, కాలిసిఫ్లోరే

34. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Golgi apparatus | (I) Circular DNA molecule |
| (B) Mitochondrion | (II) Synthesis of carbohydrates |
| (C) Chromatophores | (III) Modification of proteins |
| (D) Cytoskeleton | (IV) Pigments |
| | (V) Proteinaceous structures |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) గాల్జి పరికరం | (I) వృత్తాకార DNA అణువు |
| (B) మైటోకాండ్రియన్ | (II) కార్బోహైడ్రేట్ల సంశ్లేషణ |
| (C) క్రోమాటోఫోర్‌లు | (III) ప్రోటీన్ల రూపాంతరం |
| (D) కణ అస్థిపంజరము | (IV) వర్ణద్రవ్యాలు |
| | (V) ప్రోటీన్‌యుత నిర్మాణాలు |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (IV) | (V) | (I) |
| (2) | (III) | (I) | (IV) | (V) |
| (3) | (V) | (II) | (IV) | (III) |
| (4) | (III) | (V) | (IV) | (I) |

Rough Work

35. Identify the correct pair of statements

(I) The alternate name of thymine is 5-methyl uracil.

(II) Arachidonic acid molecule contains less number of carbons than palmitic acid.

(III) Cellulose contains complex helices.

(IV) Aquaporin is a polypeptide.

సరియైన వ్యాఖ్యల జతను గుర్తించండి

(I) థయమిన్‌కు మరొకపేరు 5-మిథైల్ యురాసిల్

(II) అరాఖిడోనిక్ అమ్ల అణువు పామిటిక్ ఆమ్లం కంటే తక్కువ కర్బనాలను కలిగి ఉంటుంది

(III) సెల్యులోస్ సంక్లిష్ట సర్పిలాలను కలిగి ఉంటుంది

(IV) ఆక్వాపోరిన్ ఒక పాలీపెప్టైడ్

(1) (II, III) (2) (I, II) (3) (II, IV) (4) (I, IV)

---

36. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Anaphase-I | (I) Splitting of the centromere |
| (B) Anaphase-II | (II) Recombinase |
| (C) Pachytene | (III) Sister chromatids associated at their centromere |
| (D) Diakinesis | (IV) Chromosomes aligned on the equatorial plate |
| | (V) Nucleolus disappears |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) చలనదశ-I | (I) సెంట్రోమియర్ విభజనం చెందడం |
| (B) చలనదశ-II | (II) రికాంబినేస్ |
| (C) పాఖీటీన్ | (III) సెంట్రోమియర్‌ల వద్ద సోదర క్రోమాటిడ్‌లు కలిసి ఉంటాయి |
| (D) డయాకైనెసిస్ | (IV) క్రోమోజోములు మధ్యస్థ పటలిక వద్ద అమరి ఉంటాయి |
| | (V) కేంద్రకాంశము అంతర్ధానమవుతుంది |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (I) | (II) | (V) |
| (2) | (III) | (V) | (II) | (IV) |
| (3) | (II) | (III) | (V) | (IV) |
| (4) | (I) | (III) | (IV) | (II) |

---

Rough Work

37. How many chromosomes are present in each of the following with respect to maize plant respectively ?

(a) leaf epidermal cell
(b) antipodal cell
(c) endosperm cell
(d) generative cell
(e) egg cell
(f) megaspore
(g) Microspore mother cell

మొక్కజొన్న మొక్కకు సంబంధించి, వరుసలో, ఈ దిగువనిచ్చిన వానిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?

(a) పత్రబాహ్యచర్మ కణము
(b) ప్రతిపాద కణము
(c) అంకురచ్ఛద కణము
(d) ఉత్పాదక కణము
(e) స్త్రీ బీజ కణము
(f) స్థూల సిద్ధ బీజము
(g) సూక్ష్మ సిద్ధ బీజ మాతృక కణం

(1) 10, 20, 10, 10, 10, 20, 30
(2) 20, 10, 30, 10, 10, 10, 20
(3) 20, 10, 10, 10, 20, 30, 10
(4) 30, 10, 20, 10, 20, 10, 10

---

38. Which of the characters are found in cells producing primary tissues ?

(I) Rich in protoplasm, conspicuous nucleus.
(II) Thick cell wall, few plasmodesmatal connections.
(III) Thin cell wall, many plasmodesmatal connections.
(IV) Lignin in cell wall, inconspicuous nucleus.

ప్రాథమిక కణజాలాలను ఉత్పత్తి చేసే కణాలలో ఏ లక్షణాలు కనిపిస్తాయి?

(I) జీవపదార్థం అధికం, సుస్పష్టమైన కేంద్రకం
(II) మందమైన కణకవచం, తక్కువ కణద్రవ్యబంధ బంధనాలు
(III) పలుచని కణకవచం, కణద్రవ్యబంధ బంధనాలు అధికం
(IV) లిగ్నిన్‌తో కూడిన కణకవచం, అస్పష్టమైన కేంద్రకం.

(1) (I, II)
(2) (I, IV)
(3) (I, III)
(4) (III, IV)

---

**Rough Work**

39. Identify the correct pair of statements from the following

(I) Primary phloem is commercially important in flax.
(II) The food materials in water conducting tissue are stored in thin walled cells.
(III) The water movement in vessels is bidirectional.
(IV) Mature cells where hydrostatic pressure increases during sugar transport show the presence of peripheral cytoplasm and absence of nucleus.

ఈ క్రింది వాటిలో సరియైన వ్యాఖ్యల జతను గుర్తించండి

(I) ఫ్లాక్స్‌లో ప్రాథమిక పోషక కణజాలం వాణిజ్యపరంగా ఉపయోగం
(II) నీటిని సరఫరా చేయు కణజాలంలో, కణకుడ్యాలు పలుచగా ఉన్న కణాలు ఆహార పదార్థాలను నిల్వ చేస్తాయి
(III) నీటి చలనం దారునాళాలలో ద్విదిశాగమనం
(IV) పరిపక్వ కణాలలో ఎక్కడైతే చక్కెర రవాణా జరుగుతున్నప్పుడు జలపీడన వృద్ధి జరుగుతుందో, వాటిలో పరిధీయ కణద్రవ్యం ఉండి, కేంద్రకం ఉండదు.

The correct pair is

ఇది సరియైన జత

(1) (II, III) (2) (I, II) (3) (III, IV) (4) (II, IV)

---

40. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Cultural services | (I) Nutrient cycle |
| (B) Provisioning services | (II) Afforestation |
| (C) Supporting services | (III) Flood protection by mangroves |
| (D) Regulating services | (IV) Petrocrops |
| | (V) Recreation |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) సంస్కృతి సంబంధ సేవలు | (I) ఖనిజ లవణాల వలయాలు |
| (B) సరుకుల రూప సేవలు | (II) అటవీ వర్ధకం |
| (C) ఆధార పూర్వక సేవలు | (III) మాంగ్రూవ్‌ల ద్వారా వరదల నుంచి రక్షణ కలిగించడం |
| (D) నియంత్రణాత్మక సేవలు | (IV) పెట్రో మొక్కలు |
| | (V) ఆటవిడుపు |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (II) | (III) | (I) |
| (2) | (V) | (IV) | (I) | (III) |
| (3) | (II) | (I) | (III) | (V) |
| (4) | (V) | (III) | (I) | (IV) |

---

**Rough Work**

D

## ZOOLOGY

**41.** Choose the correct statements with reference to reproduction in Paramecium

(A) The micronucleus divides by mitosis and the macronucleus by amitosis.

(B) The micronucleus is polyploid and the macronucleus is diploid.

(C) After karyokinesis the parent cell divides into two daughter cells, anterior proter and posterior opisthe.

(D) It undergoes transverse binary fission during favourable conditions.

పేరమీషియమ్ ప్రత్యుత్పత్తికి సంబంధించిన సరిఅయిన వ్యాఖ్యలను గుర్తించుము

(A) సూక్ష్మ కేంద్రకము సమవిభజన ద్వారా మరియు స్థూల కేంద్రకం ఎమైటాసిస్ ద్వారా విభజన చెందును

(B) సూక్ష్మ కేంద్రకం బహుస్థితిలోనూ మరియు స్థూలకేంద్రకం ద్వయస్థితిలోను ఉండును

(C) కారియోకైనెసిస్ తరువాత తల్లికణం విభజన చెందటం వలన ప్రోటర్ (పూర్వాంత భాగం నుండి) మరియు ఒపిస్థే (పరాంత భాగం నుండి) అను పిల్ల జీవులు ఏర్పడుతాయి

(D) ఈ జీవి అనుకూల పరిస్థితులున్నప్పుడు అడ్డు ద్విధా విచ్ఛిత్తిని జరుపుకొనును

(1) (A), (B) and (D) (2) (B), (C) and (D)

(3) (A), (C) and (D) (4) (A), (B) and (C)

---

**42.** In ADA gene therapy, identify the vector used to introduce the functional ADA cDNA into lymphocytes

(1) pBR 322 (2) Retrovirus (3) alpha-lactalbumin (4) α-1 antitrypsin

ADA జన్యు చికిత్సలో ఏ వాహకాన్ని ఉపయోగించి క్రియాత్మక ADA యొక్క cDNA ను లింఫోసైట్‌ల లోనికి ప్రవేశపెడతారు

(1) pBR 322 (2) రిట్రోవైరస్ (3) అల్ఫా-లాక్టాల్బుమిన్ (4) α-1 యాంటిట్రిప్సిన్

---

**43.** In which syndrome the somatic cells of males have Barr bodies in their nuclei ?

(1) Down's (2) Turner's (3) Edward's (4) Kline felter's

ఈ క్రింది ఏ సింద్రోమ్‌లో పురుషజీవుల దేహకణాల కేంద్రకాలు బార్ దేహాలను కలిగి ఉంటాయి.

(1) డౌన్స్ (2) టర్నర్స్ (3) ఎడ్వార్డ్స్ (4) క్లైన్‌ఫెల్టర్స్

---

**Rough Work**

44. Match the following

| List-I | List-II |
|---|---|
| (A) Ostracodermi | (I) Lobe-finned fishes |
| (B) Coelocanth | (II) Exocoetus |
| (C) Cyclostomes | (III) Extinct jawless fishes |
| (D) Osteichthyes | (IV) Hagfish |

ఈ క్రింది వానిని జతపరుచుము.

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) ఆస్ట్రకోడెర్మి | (I) లంబిక వాజ చేపలు |
| (B) సీలకాంత్ | (II) ఎక్సోసీటస్ |
| (C) సైక్లోస్టోములు | (III) విలుప్త దవడలు లేని చేపలు |
| (D) ఆస్టిక్తిస్ | (IV) హాగ్ చేప |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (I) | (IV) | (II) |
| (2) | (II) | (III) | (I) | (IV) |
| (3) | (I) | (III) | (II) | (IV) |
| (4) | (III) | (II) | (IV) | (I) |

**Rough Work**

45. Identify the correct combinations

| List-I | List-II | List-III |
|---|---|---|
| (A) Genetic load | The existence of deleterious genes within the populations | Sickle-cell anaemia. |
| (B) Founder effect | A small group of individuals from a population that start new colony in an isolated region | Beaks of Darwin's finches. |
| (C) Centripetal selection | It operates when homogenous environment changes into heterogenous type | Weight of new-born babies in London. |
| (D) Directional selection | It works by removing the individuals constantly from one end and shifting fitness towards the other end of phenotypic distribution | Average value of length of Giraffe neck. |

(1) (A) and (C)
(2) (A) and (D)
(3) (B), (C) and (D)
(4) (A), (C) and (D)

ఈ క్రింది వానిలో సరియైన సమ్మేళనములను తెలుపుము

| పట్టిక-I | పట్టిక-II | పట్టిక-III |
|---|---|---|
| (A) జన్యు భారం | జనాభాలో హానికరమైన జన్యువులు ఉండటము | సికిల్ సెల్ అనీమియా |
| (B) స్థాపక జీవుల ప్రభావం | చిన్న జీవుల సమూహము మూల జనాభా నుండి వేరయి కొత్త సహనివేశాన్ని వివక్త ప్రాంతంలో ప్రారంభిస్తాయి | డార్విన్ ఫించ్‌ల ముక్కులు |
| (C) అభికేంద్ర వరణం | సమజాతీయ వాతావరణము విషమ జాతీయ వాతావరణముగా మారినప్పుడు ఇది కలుగుతుంది | ఇంగ్లాండులో జన్మించిన నవజాత శిశువుల బరువు |
| (D) దిశాయుత వరణం | దృశ్యరూప విస్తరణలో ఒక అంత్యంలో జీవులు క్రమంగా తొలగించబడి ఇంకొక అంత్యంలో క్రమంగా వరణం కావించబడతాయి | జిరాఫీలలో మెడపొడవు సగటు విలువ |

(1) (A) మరియు (C)
(2) (A) మరియు (D)
(3) (B), (C) మరియు (D)
(4) (A), (C) మరియు (D)

**Rough Work**

D

46. In a normal ECG, the component that signifies the duration of one Cardiac Cycle is
(1) Q-T interval (2) P-R interval (3) S-T segment (4) R-R interval
ఒక సాధారణ ECGలో ఏది 'హార్ధిక వలయు' కాలావధిని తెలియచేస్తుంది
(1) Q-T అంతరం (2) P-R అంతరం (3) S-T ఖండం (4) R-R అంతరం

---

47. Identify the wrong statement with reference to the characteristics of embryonic stem cells
(1) They are pleuripotent
(2) They are isolated from epiblast tissue of blastocyst
(3) They can not proliferate in a culture medium
(4) They can give rise to the three primary germ layers
పిండమూల కణాల లక్షణాలకు సంబంధించి సరికాని వ్యాఖ్యను గుర్తించుము
(1) ఇవి నానా సామర్థ్యం కలిగి ఉంటాయి
(2) వీనిని బ్లాస్టోషిస్ట్ యొక్క ఎపిబ్లాస్ట్ కణజాలం నుండి వేరు చేస్తారు
(3) ఇవి సంవర్థన మాధ్యమంలో విభజన చెందవు
(4) ఇవి మూడు ప్రాథమిక బీజస్తరాలను ఏర్పరచగలుగుతాయి

---

48. Identify the wrong statement with reference to the functions of lymphatic system
(1) Transports digested fats to the blood vascular system
(2) Lymph returns the absorbed nutrients to the blood
(3) It transports lymphocytes from lymph glands to the blood
(4) It has no role in destroying the invading microorganisms
శోషరస వ్యవస్థ విధులకు సంబంధించిన సరికాని వ్యాఖ్యను గుర్తించుము
(1) జీర్ణమైన కొవ్వు పదార్థాలను రక్త ప్రసరణ వ్యవస్థకు చేరవేయును
(2) శోషరసము శోషించిన పోషకాలను తిరిగి రక్తంలోనికి చేర్చును
(3) శోషరస గ్రంథుల నుండి శోషరస కణాలను రక్తంలోనికి రవాణాచేయును
(4) లోనికి చొరబడే సూక్ష్మజీవుల భక్షణక్రియలో ఎటువంటి పాత్రను కలిగి ఉండదు

---

49. Identify the set of secondary lymphoid organs from the following
(1) Bone marrow and lymph nodes (2) Spleen and Bone marrow
(3) Bone marrow and Thymus gland (4) Spleen and lymph nodes
క్రింది వానిలో ద్వితీయ లింఫాయిడ్ అవయువాల జతను గుర్తించుము.
(1) అస్థి మజ్జ మరియు శోషరస కణుపులు (2) ప్లీహము మరియు అస్థి మజ్జ
(3) అస్థి మజ్జ మరియు థైమస్ గ్రంధి (4) ప్లీహము మరియు శోషరస కణుపులు

---

**Rough Work**

D

50. Choose the wrong statement with reference to smooth muscles

(1) Myofibrils show alternate dark and light bands

(2) They are spindle shaped uninucleate cells

(3) Their contractions are under the control of autonomous nervous system

(4) They exhibit prolonged contractions

నునుపు కండరాలకు సంబంధించిన సరికాని వ్యాఖ్యను తెలుపుము

(1) సూక్ష్మ కండర తంతువులు ఏకాంతరంగా నిష్కాంత మరియు కాంతి పట్టీలను ప్రదర్శిస్తాయి

(2) అవి కండె ఆకారంలో ఉండే ఏక కేంద్రిక కణాలు

(3) వీటి సంకోచము స్వయంచోదిత నాడీవ్యవస్థ ఆధీనంలో ఉంటుంది

(4) అవి దీర్ఘకాల సంకోచాలను చూపుతాయి

---

51. Match the following with reference to endocrine disorders

| List-I | List-II |
|---|---|
| (A) Addison's disease | (I) Hypothyroidism in adult |
| (B) Cushing's disease | (II) Hypersecretion of somatotropin in adult |
| (C) Cretinism | (III) Hyposecretion of glucocorticoids |
| (D) Myxedema | (IV) Hypothyroidism during pregnancy |
| (E) Acromegaly | (V) Over production of glucocorticoids |

మానవ హార్మోనుల అపస్థితులకు సంబంధించి ఈ క్రింది వానిని జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) అడిసన్స్ వ్యాధి | (I) ప్రౌఢులలో హైపోథైరాయిడిజమ్ |
| (B) కుషింగ్స్ సిండ్రోమ్ | (II) ప్రౌఢులలో సొమాటో ట్రోపిన్ అధికోత్పత్తి |
| (C) క్రెటినిజం | (III) గ్లూకోకార్టికాయిడ్ల అల్పోత్పత్తి |
| (D) మిక్సిడిమా | (IV) గర్భం దాల్చిన స్త్రీలో కనిపించే హైపోథైరాయిడిజమ్ |
| (E) ఆక్రోమెగాలి | (V) గ్లూకోకార్టికాయిడ్‌ల అధికోత్పత్తి |

The correct match is

ఇది సరియైన జోడింపు

(1) A-III, B-V, C-IV, D-I, E-II

(2) A-V, B-IV, C-III, D-II, E-I

(3) A-II, B-III, C-IV, D-I, E-V

(4) A-III, B-IV, C-V, D-I, E-II

---

Rough Work

52. Which one of the following is the correct statement with reference to Ascaris lumbricoides ?

(1) Monogenetic, dimorphic, pseudocoelomate and coelozoic parasite
(2) Monogenetic, dimorphic, coelomate and histozoic parasite
(3) Digenetic, dimorphic, pseudocoelomate and histozoic parasite
(4) Digenetic, dimorphic, coelonate and histozoic parasite

క్రింది వానిలో ఆస్కారిస్ లుంబ్రికాయిడిస్‌కు సంబంధించిన సరియైన దానిని తెలుపుము

(1) ఏకాతిథేయి, ద్విరూపక, మిధ్యాశరీర కుహర, కణకుహర పరాన్నజీవి
(2) ఏకాతిథేయి, ద్విరూపక, నిజశరీర కుహర మరియు కణజాల పరాన్నజీవి
(3) ద్విఅతిథేయి, ద్విరూపక, మిధ్యాశరీర కుహర, కణజాల పరాన్నజీవి
(4) ద్విఅతిథేయి, ద్విరూపక, నిజశరీర కుహర మరియు కణజాల పరాన్నజీవి

---

53. Choose the correct combinations

| List-I<br>Class | List-II<br>Character | List-III<br>Example |
|---|---|---|
| (A) Turbellaria | Mostly free living flat worms with mucus forming rhabdites in body wall | Convoluta |
| (B) Trematoda | Commonly called flukes which bear two suckers | Bilharzia |
| (C) Cestoda | Ecto and endoparasites Body unsegmented | Echinococcus |
| (D) Phasmidia | Amphids performing chemo receptor function | Trichuris |

ఈ క్రింది సరిఅయిన సమ్మేళనాలను గుర్తించుము

| పట్టిక-I<br>విభాగం | పట్టిక-II<br>లక్షణం | పట్టిక-III<br>ఉదాహరణ |
|---|---|---|
| (A) టర్బల్లేరియా | స్వేచ్ఛాజీవులు, దేహకుడ్యంలో శ్లేష్మాన్ని ఏర్పరిచే రాబ్డయిట్ అనే నిర్మాణాలుంటాయి | కన్వల్యూటా |
| (B) ట్రెమటోడా | వీటిని సాధారణంగా ఫ్లూక్స్ అంటారు. వీటికి రెండు చూషకాలుంటాయి | బిల్హార్జియా |
| (C) సెస్టోడా | ఇవి బాహ్య మరియు అంతర పరాన్న జీవులు, దేహంలో ఖండీభవనము లేదు | ఇకైనోకోకస్ |
| (D) ఫాస్మిడియా | ఆంఫిడ్‌లు రసాయనిక గ్రాహకాలుగా పనిచేస్తాయి | ట్రైక్యురిస్ |

(1) (B) and (C)
(2) (A) and (B)
(3) (A), (C) and (D)
(4) (A), (B) and (D)

---

Rough Work

54. Identify the correct passage of spermatozoa in male human reproductive system

(A) Vas deferens (B) Epididymis (C) Urethra (D) Vasa efferentia

(E) Ejaculatory duct (F) Seminiferous tubules

మానవ పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన శుక్రకణాల సరియైన ప్రయాణ మార్గాన్ని గుర్తించుము

(A) శుక్రవాహిక (B) ఎపిడిడైమిస్ (C) ప్రసేకము (D) శుక్రనాళికలు

(E) స్కలన నాళము (F) శుక్రోత్పాదక నాళికలు

(1) B → D → F → C → A → E

(2) B → E → C → F → A → D

(3) F → D → B → A → E → C

(4) F → B → A → D → E → C

---

55. Match the following with reference to geological time-scale

| List-I | List-II |
|---|---|
| (A) Origin of trilobites | (I) Silurian |
| (B) Origin of ostracoderms | (II) Carboniferous |
| (C) Origin of fishes | (III) Cambrian |
| (D) Origin of amphibians | (IV) Ordovician |
| (E) Origin of cotylosaurs | (V) Devonian |

భౌమకాలమాన ప్రకారము ఈ క్రింది వానిని జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) ట్రైలోబైట్ల ఆవిర్భావం | (I) సైలూరియన్ |
| (B) ఆస్ట్రకోడర్మ్‌ల ఆవిర్భావం | (II) కార్బోనిఫెరస్ |
| (C) చేపల ఆవిర్భావం | (III) కేంబ్రియన్ |
| (D) ఉభయ చరాల ఆవిర్భావం | (IV) ఆర్డోవిసియన్ |
| (E) కాటిలోసార్‌ల ఆవిర్భావం | (V) డివోనియన్ |

The correct match is

ఇది సరియైన జోడింపు

(1) A-III, B-V, C-I, D-IV, E-II

(2) A-II, B-V, C-I, D-IV, E-III

(3) A-III, B-IV, C-II, D-V, E-I

(4) A-III, B-IV, C-I, D-V, E-II

---

Rough Work

D

56. The cells lining the base of the intestinal glands that secrete lysozyme are
(1) Brunner's glands (2) Parietal cells
(3) Neck cells (4) Paneth cells

ఆంత్ర గ్రంథుల ఆధారంలో ఉండి లైసోజోమ్‌ను స్రవించు కణాలు ఏవి?
(1) బ్రన్నర్ గ్రంథులు (2) కుడ్యకణాలు
(3) గ్రీవ కణాలు (4) పనీత్ కణాలు

---

57. The unit formed by a longitudinal row of kinetosomes together with the corresponding kinetodesmata is
(1) Myoneme (2) Motorium (3) Dynein (4) Kinety

ఒక ఆయత వరుసలో ఉన్న కైనెటోజోమ్‌లు వాటి కైనెటోడెస్మాటాలు కలిసి ఒక ప్రమాణంగా ఏర్పడుతుంది. దీనిని ఇలా పేర్కొంటారు
(1) మయోనీమ్ (2) మోటోరియమ్ (3) డైనీన్ (4) కైనెటి

---

58. Match the following

| List-I | List-II |
|---|---|
| (A) Obligatory anaerobe | (I) Fasciola hepatica |
| (B) Facultative anaerobe | (II) Antelope |
| (C) Polyembryony | (III) Ascaris lumbricoides |
| (D) Reservoir host | (IV) Female culex mosquito |
| (E) Biological vector | (V) Entamoeba histolytica |

క్రింది వానిని జత కూర్చుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) అవికల్పిక అవాయు జీవి | (I) ఫాసియోలా హెపాటికా |
| (B) వైకల్పిక అవాయు జీవి | (II) ఎంటిలోప్ |
| (C) పాలిఎంబ్రియోని | (III) ఆస్కారిస్ లుంబ్రికాయిడిస్ |
| (D) ఆశయాతిథేయి | (IV) ఆడక్యూలెక్స్ దోమ |
| (E) జీవవాహకం | (V) ఎంటమీబా హిస్టోలైటికా |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) | (E) |
|---|---|---|---|---|---|
| (1) | (V) | (II) | (I) | (III) | (IV) |
| (2) | (V) | (III) | (I) | (II) | (IV) |
| (3) | (IV) | (II) | (I) | (III) | (V) |
| (4) | (IV) | (III) | (I) | (II) | (V) |

---

**Rough Work**

D

59. Statement (S) : Marine lampreys migrate to rivers for spawning.
Reason (R) : Marine lampreys return to sea water after spawning.
(1) Both (S) and (R) are correct but (R) is not the correct explanation to (S)
(2) Both (S) and (R) are correct and (R) is the correct explanation to (S)
(3) (S) is wrong but (R) is correct
(4) (S) is correct but (R) is wrong
వ్యాఖ్య (S) : సముద్ర లాంప్రేలు నదులకు గుడ్లు పెట్టడానికి ప్రవాసం చేస్తాయి
కారణం (R) : సముద్ర లాంప్రేలు గుడ్లు పెట్టిన తరువాత తిరిగి సముద్రాన్ని చేరుతాయి
(1) (S) మరియు (R) రెండు సరియైనవి కాని (S) కు (R) సరియైన వివరణ కాదు
(2) (S) మరియు (R) రెండు సరియైనవి మరియు (S) కు (R) సరియైన వివరణ
(3) (S) సరియైనది కాదు కాని (R) సరియైనది
(4) (S) సరియైనది, కాని (R) సరియైనది కాదు

---

60. Which one of the following diseases is not treated by Inactivated Whole Agent Vaccines ?
(1) Hepatitis-A (2) Bubonic Plague (3) Cholera (4) Typhoid
క్రింది వానిలో ఏ వ్యాధి చికిత్స కొరకు నిష్క్రియా సంపూర్ణ ప్రాతినిధ్య వాక్సిన్‌లను ఉపయోగించరు?
(1) హెపటైటిస్-A (2) బ్యుబోనిక్ ప్లేగు (3) కలరా (4) టైఫాయిడ్

---

61. Severe combined immunodeficiency in man is caused by
(1) Deletion of gene encoding for ATPase
(2) Point mutation in gene encoding for Adenosine deaminase
(3) Point mutation in gene encoding for ATPase
(4) Deletion of gene encoding for Adenosine deaminase
మానవునిలో తీవ్ర సమ్మిళిత వ్యాధి నిరోధక లోపం దేనివలన కలుగుతుంది?
(1) ATPఏజ్‌ను సంకేతించే జన్యువు పరిత్యాగం
(2) ఎడినోసిన్ డిఎమినేజ్‌ను సంకేతించే జన్యువులో బిందు ఉత్పరివర్తన
(3) ATPఏజ్‌ను సంకేతించే జన్యువులో బిందు ఉత్పరివర్తన
(4) ఎడినోసిన్ డిఎమినేజ్‌ను సంకేతించే జన్యువు పరిత్యాగం

---

**Rough Work**

D

62. Choose the correct statements with reference to Mutation Theory

(A) Mutations occur from time to time in naturally breeding populations

(B) Mutations are continuous and accumulated over generations

(C) Mutations are fulfledged and there are no intermediate forms

(D) Mutations are not subjected to natural selection

(1) (B) and (C) (2) (A) and (B) (3) (C) and (D) (4) (A) and (C)

ఉత్పరివర్తన సిద్ధాంతానికి సంబంధించిన సరియైన వ్యాఖ్యలను గుర్తించుము

(A) సహజంగా ప్రజననం జరిపే జనాభాలోని జీవులలో కాలానుగుణంగా ఉత్పరివర్తనాలు సంభవిస్తాయి

(B) ఉత్పరివర్తనాలు అవిచ్ఛిన్నం మరియు ఇవి తరతరాలుగా సంచితమవుతాయి

(C) ఉత్పరివర్తనాలు పరిపూర్ణమైనవి మరియు మాధ్యమిక దశలుండవు

(D) ఉత్పరివర్తనాలు ప్రకృతివరణానికి గురికావు

(1) (B) మరియు (C) (2) (A) మరియు (B) (3) (C) మరియు (D) (4) (A) మరియు (C)

---

63. Which of the following disorders is not caused by Pleiotropic alleles ?

(1) Sickle-cell anaemia (2) Cystic fibrosis

(3) Phenyl ketonuria (4) Erythroblastosis foetalis

ఈ క్రింది వానిలో ఏ వ్యాధి ప్లియోట్రోపీయుగ్మ వికల్పకాల వలన కలుగదు

(1) కొడవలి - కణరక్తహీనత (2) సిస్టిక్ ఫైబ్రోసిస్

(3) ఫినైల్ కిటో న్యూరియా (4) ఎరిత్రోబ్లాస్టోసిస్ ఫీటాలిస్

---

64. In birth control methods, which one of the following is an Intra Uterine Device ?

(1) LNG-20 (2) Saheli (3) Vaginal ring (4) DMPA

ఈ క్రింద ఇవ్వబడిన జనన నియంత్రణ పద్ధతులలో ఏది గర్భాశయాంతర సాధనము అయివున్నది?

(1) LNG - 20 (2) సహేలి (3) యోని వలయం (4) DMPA

---

**Rough Work**

65. Statement (S) : In brain stem, the pons is called as pneumotaxic centre with an ability to moderate the functions of the "respiratory rhythm centre".

Reason (R) : Neural signals from this centre can reduce the duration of expiration, thereby alter the respiratory rate.

Correct answer is

(1) Both (S) and (R) are correct but (R) is not the correct explanation to (S)

(2) Both (S) and (R) are correct and (R) is the correct explanation to (S)

(3) (S) is wrong but (R) is correct

(4) (S) is correct but (R) is wrong

వ్యాఖ్య (S) : మెదడు కాండములోని పాన్సును న్యూమోటాక్సిక్ కేంద్రమంటారు. ఇది తగిన రీతిలో శ్వాసలయబద్ధ విధులను సవరించగలుగుతుంది.

కారణం (R) : ఈ కేంద్రపునాడీ సంకేతాలు ఉచ్ఛ్వాశ అవధిని తగ్గించి శ్వాసరేటును మార్చగలవు.

ఇది సరియైన సమాధానము

(1) (S) మరియు (R) రెండు సరియైనవి కాని (S) కు (R) సరియైన వివరణ కాదు

(2) (S) మరియు (R) రెండు సరియైనవి మరియు (S) కు (R) సరియైన వివరణ

(3) (S) సరియైనది కాదు, కాని (R) సరియైనది

(4) (S) సరియైనది, కాని (R) సరియైనది కాదు

---

66. What is the correct sequence of Man, taxonomically starting from superfamily to sub-family ?

(1) Hominoidea, Hominidae, Homininae
(2) Homininae, Hominoidea, Hominidae
(3) Hominidae, Homininae, Hominoidea
(4) Hominoidea, Homininae, Hominidae

మానవుడి వర్గీకరణంలో అధికుటుంబం నుండి ఉపకుటుంబానికి కల వరుస విధానాన్ని గుర్తించుము

(1) హోమినాయిడియా, హోమినిడే, హోమినినే
(2) హోమినినే, హోమినాయిడియా, హోమినిడే
(3) హోమినిడే, హోమినినే, హోమినాయిడియా
(4) హోమినాయిడియా, హోమినినే, హోమినిడే

---

Rough Work

D

67. Match the following with reference to eye of insect

| List-I | List-II |
|---|---|
| (A) Appoposition image | (I) Secrete crystalline cone |
| (B) Dioptrical region | (II) Refractive region of an ommatidium |
| (C) Retinulae | (III) Region having cornea and crystalline cone |
| (D) Vitrellae | (IV) Houseflies |
| (E) Cornea | (V) Photoreceptor cells |

కీటకపు కంటికి సంబంధించిన ఈ క్రింది వానిని జత కూర్చుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) ఎపొప్పొజిషన్ ప్రతిబింబం | (I) స్ఫటిక శంకువును స్రవించును |
| (B) కాంతికేంద్రీకరణ ప్రాంతం | (II) నేత్రాంశపు వక్రీభవన ప్రాంతము |
| (C) నేత్రపటల కణాలు | (III) శుక్లపటలము మరియు స్ఫటిక శంకువు కల ప్రాంతము |
| (D) విట్రిల్లే | (IV) ఈగలు |
| (E) శుక్లపటలం | (V) కాంతి గ్రాహక కణాలు |

The correct match is

ఇది సరియైన జోడింపు

(1) A-V, B-IV, C-III, D-I, E-II
(2) A-IV, B-III, C-V, D-I, E-II
(3) A-III, B-II, C-IV, D-V, E-I
(4) A-IV, B-V, C-III, D-II, E-I

68. The contractile regulatory proteins that mask and unmask active sites in the sarcomere are

(1) Troponin and Tropomyosin
(2) Troponin and Myosin
(3) Actin and Myosin
(4) Troponin-I and Troponin-C

సార్కోమియర్‌లోని ఏ నియంత్రణ ప్రోటీన్లు చైతన్య స్థానాలను ఆచ్ఛాద మరియు అనాచ్ఛాదం చేయుటలో పాల్గొంటాయి

(1) ట్రోపోనిన్ మరియు ట్రోపోమయోసిన్
(2) ట్రోపోనిన్ మరియు మయోసిన్
(3) ఏక్టిన్ మరియు మయోసిన్
(4) ట్రోపోనిన్-I మరియు ట్రోపోనిన్-C

Rough Work

D

**69.** Statement (S) : Cockroach is "paurometabolous" with reference to its development

Reason (R) : In the development of cockroach, there is no nymphal stage.

Correct answer is

(1) Both (S) and (R) are correct but (R) is not the correct explanation to (S)

(2) Both (S) and (R) are correct and (R) is the correct explanation to (S)

(3) (S) is wrong but (R) is correct

(4) (S) is correct but (R) is wrong

వ్యాఖ్య (S) : బొద్దింక వృద్ధిచెందడాన్ని 'పారామెటాబోలస్' అంటారు.

కారణం (R) : బొద్దింక అభివృద్ధిలో స్వరూప శాబకము ఏర్పడదు.

ఇది సరియైన సమాధానము

(1) (S) మరియు (R) రెండు సరియైనవి కాని (S) కు (R) సరియైన వివరణ కాదు

(2) (S) మరియు (R) రెండు సరియైనవి మరియు (S) కు (R) సరియైన వివరణ

(3) (S) సరియైనది కాదు, కాని (R) సరియైనది

(4) (S) సరియైనది, కాని (R) సరియైనది కాదు

---

**70.** Alleles for a gene I are $I^A$, $I^B$ and $I^o$. If $I^A$ and $I^B$ are dominant over $I^o$, then $I^A = I^B > I^o$ is indicative of

(1) Co-dominance (2) Recessive

(3) Wiener hypothesis (4) Dominance

I అనే జన్యువుకు $I^A$, $I^B$ మరియు $I^o$ అనే యుగ్మ వికల్పాలు ఉంటాయి. $I^A$ మరియు $I^B$ అనునవి $I^o$ కన్నా బహిర్గతాలు అయితే $I^A = I^B > I^o$ దేనిని సూచిస్తుంది

(1) సహబహిర్గతము (2) అంతర్గతము

(3) వీనర్ సిద్ధాంతము (4) బహిర్గతము

---

**71.** Choose the wrong match with reference to joints

(1) Gomphoses — Intercarpal joint

(2) Syndesmoses — Membrane between Tibia and Fibula

(3) Symphysis — Joints between vertebrae of mammals

(4) Synchondrosis — Epiphyseal plate

ఈ క్రింది వానిలో కీళ్ళకు సంబంధించిన సరికాని దానిని తెలుపుము

(1) గోంఫోజ్‌లు — అంతర మణి బంధకాల కీలు

(2) సిండీస్మోజ్‌లు — అంతర మరియు బహిర్జంఘికల మధ్య కల త్వచము

(3) సంధానం — క్షీరదాల కశేరుకాల మధ్య ఉండే కీలు

(4) సిన్‌కాండ్రోసిస్ — ఎపిఫెసియల్ ఫలకము

---

**Rough Work**

